**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 11 సోమవారం, ఏప్రిల్ 15, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## లోక్‌సభ ఎన్నికల్లో 15 సీట్లలో గెలవాలి: కాంగ్రెస్

### అత్యధిక స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### కాంగ్రెస్ లోక్‌సభ ఇన్‌చార్జులు, అభ్యర్థులకు ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని.. ఉత్తర భారతంలో బీజేపీ బల హీనపడుతుందని అంతర్గత సర్వేలు చెప్తున్నాయని వివరించారు. తెలంగాణలో కనీసం 14 స్థానాల్లో గెలుస్తామని వెల్లడైందన్నారు. ఈ సానుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని.. ఎన్నికలు ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకరోజు పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన కేసీ వేణుగోపాల్.. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్లో టీపీసీసీ ముఖ్య నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు, కీలక నేతలు, పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ వారికి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పార్టీ నేతలంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "ఈ నెల 18లోపు పార్లమెంటు సెగ్మెంట్ల పరిధిలో.. అసెంబ్లీ, మండలం, గ్రామం ప్రాతిపదికన ఎక్కడెక్కడ ఎప్పుడు ప్రచారం చేపట్టాలో పక్కా షెడ్యూల్ రూపొందించుకోవాలి. దాన్ని ఏఐసీసీకి పంపాలి. అభ్యర్థులు పూర్తిగా క్షేత్ర స్థాయిలోనే ఉండాలి. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు తిరగాలి. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీల సదస్సులు పెట్టండి. మాదిగ సామాజికవర్గ ఓట్లను పొందేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లండి. ఏఐసీసీ నేతలు వారికి అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి తెలంగాణలో పర్యటిస్తారు. అందుకు తగినట్టుగా ప్రచార షెడ్యూల్, ఏర్పాట్లు చేసుకోండి.." అని కేసీ వేణుగోపాల్ సూచించారు. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ అని, బీజేపీకి తెలంగాణ ప్రజల పట్ల వ్యతిరేకత ఉందని.. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటయ్యాయని.. ఆ పార్టీల మధ్య లోపాయకారీ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీజేపీ వైఫల్యాలు, బీఆర్ఎస్ దుర్మార్గాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.



## 'తాటికొండ'కు ఘన్‌పూర్ బాధ్యతలు

### కేసీఆర్‌ను కలిసిన రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి పిలుపురావడంతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదివారం ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌కు చేరుకుని కలిశారు. ఈ సందర్భంగా రాజయ్యకు బీఆర్ఎస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బాధ్యతలను కేసీఆర్ అప్పగించారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇటీవల రాజకీయ పరిణామాలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. పార్టీలో సరైన గుర్తింపు లేదంటూ కడియం శ్రీహరి పోరు పడలేక రాజయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. అయితే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడమే కాకుండా తన కుమార్తె కావ్యకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ ఇప్పించుకున్నారు. బీఆర్ ఎస్ వరంగల్ ఎంపీ టికెట్‌పై ఆశ పెట్టుకున్న రాజయ్యకు నిరాశే మిగిలింది. ఆ టికెట్‌ను డాక్టర్ సుధీర్‌కుమార్‌కు కేటాయించారు. అయితే జనగా మ ఎమ్మెల్యే పల్లా దౌత్యంతో కేసీఆర్ నుంచి పిలుపురావ డంతో భేటీ అయ్యారు. రానున్న రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని కేసీఆర్ భరోసా ఇచ్చారని రాజయ్య తెలిపారు.



## చిన్నప్పుడు శివశివానీ స్కూల్లో పరీక్ష పేపర్లు కొట్టేసిన వ్యక్తి జగన్: పవన్ కల్యాణ్

తెనాలి అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ లకు మద్దతుగా జనసేనాని పవన్ కల్యాణ్ తెనాలిలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ప్రజల పాస్ పుస్తకాలపై, పొలాల్లో హద్దు రాళ్లపై కూడా చెదరని చిరునవ్వుతో జగన్ ఫొటోలు కనిపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రం తన సొత్తు అనుకుంటున్నాడు... జగన్.. నువ్వు కిందపడే రోజు దగ్గర్లోనే ఉంది అంటూ హెచ్చరించారు. జగన్ కు అహంకారం తలకెక్కిందని, అందరం ఆయనకు బానిసలం అనుకుంటున్నాడని మండిపడ్డారు. ఈజిప్టులో హొస్నీ ముబారక్ అనే నేత 30 ఏళ్లుగా నిరంకుశంగా వ్యవహరించాడని, ఓ టైలర్ తిరుగుబాటు మిగతా ప్రజలను చైతన్యవంతులను చేసి హొస్నీ ముబారక్ అంతు చూసిందని వివరించారు. శ్రీలంకలో కూడా ప్రజాగ్రహం పెల్లుబుకిందని, ప్రజలు దేశాధ్యక్షుడి భవనంలోకి వెళ్లి స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టారని... రేపు తాడేపల్లి ప్యాలెస్ లో కూడా ఇలాగే ప్రజలు వచ్చి కూర్చుంటారని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారిని మద్యం షాపుల వద్ద కాపలా పెట్టించాడని, సమస్యల పరిష్కారం గురించి అడిగిన అంగన్వాడీలను కొట్టించాడని ఆరోపించారు. చిన్నప్పుడు శివశివానీ స్కూల్లో పరీక్ష పేపర్లు కొట్టేసిన వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు.

**నా జ్ఞానానికి కారణం ఆ వైశ్య మిత్రుడే!**

నేను ఇవాళ ఇంత జ్ఞానం సంపాదించడానికి నా చిన్ననాటి వైశ్య మిత్రుడు అందించిన పుస్తకాలే కారణం. వైశ్య సోదరులపై దాడులు జరగకుండా, వ్యాపారాలు సాఫీగా జరిగేలా చూస్తాం. స్థానిక బంగారు వ్యాపారులకు అండగా నిలబడతాం. అసలైన పాలన ఎలా ఉంటుందో తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ ద్వారా చేసి చూపిస్తాం. ఇక్కడి రైతుల సంక్షేమం కోసం పాటుపడతాం. చెక్ డ్యాముల నిర్మాణం చేపడతాం. అసెంబ్లీలో బూతులు తిట్టే సంప్రదాయాన్ని అడ్డుకుంటాం. చట్టసభలో సమస్యలపై చర్చ జరిగేలా చూస్తాం.

**దోపిడీ చేస్తూ బలిసి కొట్టుకుంటున్నారు**

రాష్ట్రంలో కొందరు జగన్ మనుషులు ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తూ బలిసి కొట్టుకుంటున్నారు. పెద్దిరెడ్డి కుటుంబం, సజ్జల కుటుంబం ఇసుకను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల నిధి డబ్బులు దోచేసిన వ్యక్తి జగన్. ఇసుక దొరక్కుండా చేసి 21 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశాడు.

## సీఎం రమేశ్ కు ఢిల్లీ బాగా తెలుసు... అవతలి వ్యక్తికి ఢిల్లీ వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది: చంద్రబాబు



విశాఖ జిల్లా పాయకరావుపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇవాళ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికగానే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇవాళ మోదీ సంకల్ప్ పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు. మేం ఇప్పటికే ఏపీలో సూపర్-6 పేరుతో మేనిఫెస్టో తీసుకువచ్చాం... మిత్రుడు పవన్ కల్యాణ్ 6 కాదు సార్ 10 ఇద్దాం అని అన్నాడు... నేను ఓకే అన్నాను... ఇప్పుడు మేమిచ్చే పథకాలు, కేంద్రం ఇచ్చే పథకాలు కలుపుకుంటే ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చంద్రబాబు వివరించారు. మనం మహాలక్ష్మి పథకం అన్నాం... వారు నారీ శక్తి అన్నారు... ఈ రెండు కలుపుతాం అన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఇస్తామని, ఇద్దరుంటే రూ.3000, ముగ్గురుంటే రూ.4500 ఇస్తామని తెలిపారు. జగన్ ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇస్తున్నాడని మండిపడ్డారు. కానీ తాము తల్లికి వందనం కింద, ఎంత మంది ఉన్నా రూ.15 వేల చొప్పున ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు కూడా ఇచ్చే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. నాడు దీపం పథకం తానే తీసుకువచ్చానని, ఇప్పుడు రేట్లు పెరగడంతో వాడకం మానేశారని, తాము అధికారంలోకి వస్తే ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం కాబట్టి ఆటోడ్రైవర్లకు కూడా సమాన ప్యాకేజి కల్పిస్తాం... త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తామని చంద్రబాబు వివరించారు. కేంద్రం యువశక్తి పథకం తీసుకువస్తోంది, మనది యువగళం... ఈ రెండు కలుపుతాం... 20 లక్షల ఉద్యోగాలు మీకిచ్చే బాధ్యత మాది... నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇప్పిస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. మేం అధికారంలోకి వస్తే నెలకు రూ.4 వేల పెన్షన్ ను మీ ఇంటి వద్దకే అందిస్తా... మేం అధికారంలోకి వచ్చేది జూన్ లో... కానీ ఏప్రిల్, మే నెల పెన్షన్లను కూడా కలిపి జూన్ లో అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గరీబ్ యోజన కింద కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యం పథకాన్ని కూడా కొనసాగిస్తామని వెల్లడించారు. జగన్ ఏమీ ఇవ్వకుండా, కేంద్రం ఇచ్చేవాటికి తన స్టిక్కర్లు వేసుకుంటున్నాడని విమర్శించారు. వాలంటీర్లకు కూడా ఇప్పటికే చెప్పాం... గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతాం అని హామీ ఇచ్చారు.



## రేవంత్ కాంగ్రెస్‌లో ఉంటే నష్టపోతారు బీజేపీలోకి వస్తానంటే ఆహ్వానిస్తా: ఎంపీ అర్వింద్

హైదరాబాద్: సీఎం రేవంత్ కొన్ని కార్యక్రమాలు చురుగ్గా చేశారని, ఆయనకు మరో 15 ఏళ్ల వరకు రాజకీయాల్లో మంచి అవకాశాలున్నాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అభిప్రాయపడ్డారు. ఆయన ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఉంటే ఆయన మరింత నష్టపో తారని స్పష్టం చేశారు. ఆయన బీజేపీ లోకి వస్తానంటే ఆహ్వానిస్తానన్నారు. రేవంత్ అసమర్థుడు కారని, కాంగ్రెస్‌లో ఉంటే మాత్రం అసమ ర్థునిగా మిగిలిపోతా రన్నా రు. మోదీ ప్రభుత్వంలో పసుపు రైతులకు మార్కె ట్ పెరిగిందని, ప్రధాని మోదీ పై ప్రేమతోనే పసుపు రైతులు ఈసారి బీజేపీకి ఓటు వేస్తారని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తోందన్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వం ప్రకటన చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ మేనిఫెస్టోలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలే పేర్కొన్నారని విమర్శించారు. సరైన సమయంలో ధాన్యం కొనుగోలు జరగడం లేదని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తప్పు చేస్తే జైల్లో వేయాలని, రోజూ అదే అంశంపై మాట్లాడటం అనవసరమన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

జన సముద్రం : ఏప్రిల్ 14 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్, పాంప్లెట్స్, స్టికర్స్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.అగ్నిమాపక అఖిలభారత వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో ప్రతి రోజు ఒక ప్రజా సంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తారని, ప్రజలను అప్రమత్తం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 15న జిల్లాలోని రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రజా సంచార ప్రదేశాలు, ఏప్రిల్ 16న అపార్ట్మెంట్స్ నందు, ఏప్రిల్ 17న ఆసుపత్రులు, ఏప్రిల్ 18న పెట్రోల్ బంక్స్, గ్యాస్ సిలిండర్ గోదాములు, ఏప్రిల్ 19న వాణిజ్య ప్రదేశాలు మల్టీప్లెక్స్, సినిమా థియేటర్స్, విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్ లలో అగ్ని ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20న ఫైర్ స్టేషన్ లో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు పెద్దపెల్లి అగ్నిమాపక కార్యాలయంలో 1944వ సంవత్సరంలో ఏప్రిల్ 14న ముంబైలో ఒక భారీ నౌకకు అగ్నిప్రమాదం సంభవించి, అగ్ని ప్రమాదం నివారించే సమయంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని వారి యొక్క ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ అగ్నిమాపక జెండా సగం వరకు ఎగరవేసి, 2 నిమిషాల పాటు మౌనం పాటిస్తూ



వారికి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మ్యాన్ ఎం.డి. సిరాజుద్దీన్, డ్రైవర్ ఆపరేటర్ పి.చంద్రయ్య, అగ్నిమాపక సిబ్బంది కే. శ్రీనివాస్, పి.నరేందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలు రాజన్న సిరిసిల్ల న్యూస్

జన సముద్రం ప్రతినిధి :ఏప్రిల్ 14 ఈరోజు మల్లారెడ్డి పెట్ గ్రామం గంభీరావు పెట్ మండలం లో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి,అయినటువంటి అంబేద్కర్ గారి యొక్క 134వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా గ్రామ ప్రజలు కుల మతాలకి అతీతంగా, అంబేద్కర్ అంటే కొందరి వాడే కాదు అందరి వాడు అనీ చాటుతూ చెప్తూ అంబేద్కర్ గారూ చేసినా కృషి ని స్మరించుకున్నారు ఇందులో భాగంగా పోతుల సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక్కడు కాదు అనీ అంబేద్కర్ అంటే సింబల్ అని గుర్తు చేశారు...అంబేద్కర్ గారి యొక్క జయంతి ని ప్రపంచ దేశాలు అన్నీ ప్రపంచ విజ్ఞాన దినోత్సవము గా జరుపుకుంటున్నాయి గుర్తు చేసుకున్నారు... ఈ కార్యక్రమం లో పాత్తేమ్ ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి యొక్క గొప్పతనాన్ని వివరించి ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం అందరికి సమాన అవకాశాలు కల్పించినరు ఈరోజు రాజ్యాంగ లేనిది ఈరోజు మనం పొందుతున్న అవకాశలు హక్కులు అతను కల్పించిన హక్కులు అని మాట్లాడినారు ఇట్టి కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ సంఘం సభ్యులు, భూపెల్లి హన్మాండ్లు, జక్కుల నారాయణ కొండ%శీ% ఎల్లయ్య,పోతుల జనర్ధన్ జీనుక నర్సయ్య, జక్కుల నవీన్, పోతుల రాజు మ్యాకల శ్రీనివాస్ పల్లటి రాజు



బైండ్ల నారాయణ పల్లె బాలరాజ్, కర్రే ఎల్లయ్య, పల్లటి ప్రశాంత్, మినప రాజు గ్రామ ప్రజలు : గ్రామ పెద్దలు గాండ్ల రాజాం పతెం ఆంజనేయులు శెట్టి రవి, కాముటం రాజేందర్. కస దేవరజ్ రాజా మల్లు బిచ్చల సందీప్ రెడ్డి, సుల్తాని ఎల్లారెడ్డి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు

## పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అశ్వారావుపేట ( జన సముద్రం న్యూస్ )అశ్వారావుపేట స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్వారావుపేట మండల అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు బూసి పాండురంగా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నేడు మనము అనుభవించే ఫలాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివని మనం ఈరోజు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామంటే ఆయన కల్పించిన వాక్ స్వతంత్రమేన ని రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహం వద్ద 133 వ జయంతి వేడుకలను జరుపు కోవటం చాలా సంతోషం అని అన్నారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు ప్రాథమిక హక్కులు వినియోగించుకొని పేదవారు సమాజంలో గౌరవ ప్రధంగా బ్రతకగలుగుతున్నారు. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని ఆయన అన్నారు అంటరానితనం, కుల, నిర్మూలన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని భారత దేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా ఆయన పని చేశారు ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయనేత, సంఘసంస్కర్త, అయిన అంబేద్కర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



శాసనసభ్యులు జారే ఆదినారాయణ అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు బూసి పాండురంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్ సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం సింహాచలం జూపల్లి ప్రమోద్ ఫణి తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల స్ఫూర్తిని చాటి చెప్పాలి

### మహబూబాబాద్ లో విజయవంతంగా టీపీటీఎఫ్ మార్నింగ్ వాక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ నెల మహనీయులకు జన్మనిచ్చిన నెల, అలాగే ఈ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి తో పాటు ఉస్మానియా విప్లవ విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి వర్ధంతి కూడా కావడం వల్ల ఈ రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీపీటీఎఫ్ జిల్లా నాయకులు తెలిపారు. ఉదయం 6 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జార్జ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తర్వాత మార్నింగ్ వాక్ మొదలై రైల్వే స్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్ రాం, ఇల్లందు రోడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులు అర్పించి కోర్టు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది.అంబేద్కర్ కు నివాళులు అర్పించిన అనంతరం టీపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు, సిద్ధోజు కవిత, మైస శ్రీనివాస్, చుంచు శ్రీశైలం మాట్లాడారు రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ఆనాడు పూలే మొదలుపెట్టిన పోరాటాన్ని రెండు శతాబ్దాలు గడిచినా, ఇప్పటికీ కొనసాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా వ్యక్తులను ప్రేమిస్తూ, మతాలను, వాటి ఆధిపత్య భావజాలాన్ని పూలే వ్యతిరేకించాడని అన్నారు. అంబెద్కర్ రాసిన రాజ్యాంగంలో అసమానతలను రూపుమాపడానికి ఉన్న అధికరణలు అమలుకావడం లేదని, దోపిడీ, పీడన, అణచివేత, ఆధిపత్యాలను పెంచే విధానాలు అమలవుతున్నయని అన్నారు. ప్రజలకు మేలు చేసే ప్రాథమిక హక్కులు, అదేశిక సూత్రాలు అమలు చేయడం లేదని, పాలకులు కార్పొరేట్లకు మేలు చేసేందుకు పనిచేస్తున్నారని అన్నారు. ఆనాడు ఉస్మానియా క్యాంపస్ లో జార్జ్ రెడ్డి ఎదిరించిన అరాచకాలే నేడు దేశవ్యాప్తంగా



ప్రతీచోట రాజ్యమేలుతున్నాయని వీటిని ఎదిరించాల్సిన స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ పెచ్చుమీరుతున్న మతోన్మాదాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. సామాజిక, రాజకీయ,ఆర్థిక సమానత్వం కోసం పోరాటాన్ని. కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు బలాస్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, ఏ.సువర్ణ మండల బాధ్యులు రాచకొండ ఉపేందర్, ఎస్.విద్యాసాగర్, సంగ శ్రీనివాస్, సామ సత్యం, కవిత,హరిణి, శ్రీలత, బి.రాజు, కె.భిక్షపతి, ద్యైద వెంకటేశ్వర్లు, వెంపటి విజయరాజ్, వై యాకయ్య ప్రకాశం, కోడెం శ్రీనివాస్, గుడిపోయిన వెంకటేశ్వర్లు, ధరావత్ మోహన్, సదయ్య, సురేష్, కొత్త వెంకటేశ్వర్లు, జి సరిరాం, సజ్జనం వెంకటేశ్వర్లు, ఉల్లి విద్యాసాగర్,ఏ బాబురావు, దబ్బ నరేష్, చెన్నూరు శ్రీనివాస్, ఎన్ సుధాకర్, రచ్చ రాము, ఉస్మాన్, చిందం శ్రీనివాస్ ,ఎస్ నాగేశ్వరరావు పి డి ఎస్ యు నాయకులు భువనగిరి మధు, పి వై ఎల్ నాయకులు పైండ్ల యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరికా బలరామ్ నాయక్ గెలుపు కోసం కృషి చేయాలి ఎమ్మెల్యే డా,, మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14 మహబూబాబాద్, పార్లమెంట్,మహబూబాబాద్ నియోజీకవర్గం,పట్టణ కేంద్రం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అర్బన్ కాంగ్రెస్ పార్టి, అధ్యక్షులు గణపురపు అంజయ్య అధ్యక్షతనా ఎమ్మెల్యే డా,, మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ అర్బన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న, డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భ రత్ చందర్ రెడ్డిఎమ్మెల్యే మురళి నాయక్మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరికా బలరాం నాయక్పాల్గొనగా ఈ కార్యక్రమంలో గౌ,, ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. .మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రివర్యులు పోరికా బలరాం నాయక్ గెలుపుకై మహబూబాబాద్ అర్బన్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని మాట్లాడడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు, వార్డ్ కౌన్సిలర్లు, పోతురాజు, హరిసింగ్, డాన్ శ్రీను,నిమ్మల శ్రీను, బుజ్జి వెంకన్న, కోడి నాగమణి శ్రీను, టి పి సి సి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నున వాత్ రాధ, ఎస్టి సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు,



ఖలీల్,టౌన్ ప్రధాన కార్యదర్శి, బందురు, చిరంజీవి, ఎస్ టి సెల్ అధ్యక్షుడు,రవి ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ రామ్ శెట్టి వీరేందర్, నాయకులు ఏడ్ల రమేష్ తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

జన సముద్రం : ఏప్రిల్ 14 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )విశ్వమానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా, జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలైశ్వర్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి అంబేద్కర్ కమిటీ ఉపాధ్యక్షులు రఘు చారి



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ హుజూరాబాద్ ఏప్రిల్14: అంబేద్కర్ 133వ జయంతీ ఉత్సవ సందర్భంగా అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చల్లూరి రఘు చారి గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.చారి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని,అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ వలనే రాజ్య ధికారం జరిగిందని తెలిపారు



## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బి ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్

సమసమాజ స్వాప్నికుడు ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత ,భారతరత్న డా.బి ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఎనలేని దేశ సేవను గుర్తుచేసుకోవాలి.శేరిలింగంపల్లి చందానగర్ ఏప్రిల్ 14 జనసముద్రం న్యూస్భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్.బి.ఆర్.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్న చౌడపూర్ అంబేద్కర్ యువజన సంఘం

నాయకుల ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది (ఏప్రిల్14/4/2024) పరిగి నియోజకవర్గం చౌడపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133.వ జయంతి ఉత్సవాలు చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. జెడ్పిటిసి రాందాస్ నాయక్ చౌడాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ పిఆర్టియు మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బందయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాపతి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ డైరెక్టర్ కృష్ణయ్య మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం పూలే అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేష్ పులి రాములు మాజీ అధ్యక్షులు గంగాపూరి రాములు బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీను శ్రీకాంత్ మైనార్టీ సెల్ నాయకులు ఘని ఇస్మాయిల్ యువ నాయకులు రమేష్ బన్నీవీరాపూర్ శ్రీను పాల యాదయ్య నవీన్ సుదర్శన్ సేవ్వ రమేష్ గంగపురి నర్సింలు డిజె గిరి పరిగి శీను మెలిగిద్ద శీను ప్రభాకర్ నర్సింలు గోపాల్ రాములు చాకలి యాదయ్య కుమార్ అంజి నషీర్ ప్రభాకర్ వెంకటేష్ శివ శశి బాలు మల్లేష్ ఆనంద్ అంబేద్కర్ యువజన సంఘ కమిటీ సభ్యులు పాల్గొని నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం చౌడాపూర్ మండలం కమిటీ అధ్యక్షులు మిద్దె ప్రభు ఉపాధ్యక్షులు పరిగి భరత్ ప్రధాన కార్యదర్శి. ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



## ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డా,, బి.ఆర్ అంబేద్కర్ జయంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించినా జయంతి వేడుకలలో.. డిసిసి అధ్యక్షులు జేన్న రెడ్డి భరత్ చంద్ర రెడ్డిమహబూబాబాద్ శాసనసభ్యులు డా,,మురళి నాయక్మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్ నాయక్, ముఖ్య అతిథులుగా పాల్గొని, అంబేద్కర్ ,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి ఒక దిక్సూచి అయినా డా,, బి.ఆర్ అంబేద్కర్ గారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనిఆయన నడిచిన బాటలో మనమందరం నడవాలని మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, వార్డు కౌన్సిలర్ పోతురాజు,కామ సంజీవరావు, అధికార ప్రతినిధిచుక్కల ఉదయ్ చందర్. కౌన్సిలర్ కోడిశ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వేంశెట్టి వీరేందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి, బానోత్ ప్రసాద్ నాయక్, ఎడ్ల రమేష్ గాడి పెల్లి చరణ్ కుమా



## ఘనంగా భారతరత్న డాఎంబి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 14నాంపల్లి మండల పరిధిలోని శర్భాపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాఎం బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ ఘననివాళులు అర్పించారు.ఈ సంధ్భంగా శేఖర్ పవనిజం మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలి అంటే అందాల మేడలు,రంగుల ప్రపంచం కాదు, పౌరుని నైతికాభివృదే నిజమైన దేశాభివృద్ధి అని అంబేద్కర్ అన్న మాట గుర్తుచేస్తూ ఆయన ఈ దేశానికి ఈ ప్రపంచానికి ఎంతో కృషి చేశారని అది మరువలేనిది అన్నాడు.ఈ దేశంలో జన్మించిన్నదుకు మన వంతుగా మన దేశం కోసం,మన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు. అదేవిధంగా ఈయొక్క పండగ ఏ యొక్క జాతిదో, ఏ ఒక్క కుళానిదో కాదు. మన అందరి పండగ మన అందరికీ హక్కులను కల్పించిన అంబేద్కర్ జయంతి పండగ అని పేర్కొన్నారు.బి



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బి ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్

శేరిలింగంపల్లి మాదాపూర్ ఏప్రిల్ 14 జనసముద్రం న్యూస్భారత రాజ్యంగ నిర్మాత,భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ , మరియు బిక్షపతి నగర్ లో గల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్.ఈ కార్యక్రమంలో నాయకులు,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నివాళులర్పించిన నాయకులు

జన సముద్రం న్యూస్, కోహెడ ఏప్రిల్ 14: (కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు, ప్రపంచ మేధావి గా ఆయనని కీర్తించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రక్కనే సమావేశం నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాల్లో ఎంపీటీసీలు సర్పంచులు అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన కోహెడలో ఎంపీపీ కొక్కుల కీర్తి మాజీ జెడ్పి టిసిలు కర్ర శ్రీహరి పొన్నాల లక్ష్మయ్య మాజీ సర్పంచ్ లు మంద రాజయ్య, ఆవుల మహేందర్, అంబేద్కర్ సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా సక్సెస్ అయిన ముద్దం తిరుపతి గౌడ్

**చొప్పదండి పట్టణ కాంగ్రెస్ కు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు ముద్ధం తిరుపతి**

**మొదటి నుండి పార్టీకోసం నిజాయితీగా పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముఖ్య అనుచరుడిగా పేరు**

**ముద్ధం తిరుపతి ఆధ్వర్యంలోనే పట్టణ కాంగ్రెస్ పుంజుకుంది**

**గత ఎన్నికల్లో మేడిపల్లి సత్యం గెలుపుకోసం అహర్నిశలు కృషి**





చొప్పదండి(జనసముద్రం న్యూస్):ప్రస్తుతం చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ముద్ధం తిరుపతి ప్రస్తుతం కొనసాగుతున్నారు.. తన రాజకీయ జీవితం మొదలైంది 2000సంవత్సరం. మొదట చొప్పదండి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో వార్డు మెంబర్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ 2006లో హీరో చిరంజీవి మీద అభిమానంతో వెలిశాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆయన అనుచరునిగా ప్రజారాజ్యం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని చొప్పదండిలో ఏర్పాటు చేసిన ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు మెగాస్టార్ చిరంజీవి బహిరంగ సభలో, ఇప్పటి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అభ్యర్థితో పార్టీ అధ్యక్షుడు చిరంజీవి గారితో సభా వేదిక పంచుకొని అందరినీ ఆకర్షించిన ముద్దం తిరుపతి గౌడ్ రాజకీయంగా మంచి పేరు తెచ్చుకున్నాడు. అనుకోకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం తర్వాత చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సందర్భంలో అప్పటినుండి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ.. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే బొడిగె శోభ సమయంలో చొప్పదండి నియోజకవర్గంలో ప్రజావ్యతిరేక సమస్యలపై, చొప్పదండి కుడి చెరువుపై మినీ ట్యాంక్ బండ్ ను మండలంలోని చిన్న గ్రామమైన రేవెల్ల గ్రామానికి తరలించిన సందర్భంలో చొప్పదండి ప్రజలను తన పోరాట పటిమతో ఏకతాటిపైకి తెచ్చి రాస్తారోకోలు ధర్నాలు చేసి చొప్పదండి బందుకు పిలుపునిచ్చి సక్సెస్ చేసిన నాయకుడు ముద్దమ్ తిరుపతి.. అలాగే మిషన్ కాకతీయ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి ఈటల రాజేందర్ ను అడ్డగించి మినీ ట్యాంక్బండ్ సమస్యపై ముద్దమ్ తిరుపతి వినతిపత్రం ఇచ్చి ఎమ్మెల్యే శోభను ప్రశ్నించి పట్టణ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2016లో అప్పటి మాజీ ఎంపీ నేటి బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో అప్పటి మండల అధ్యక్షుడుగా ఉన్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు మద్దతుతో చొప్పదండి పట్టణ అధ్యక్షుడిగా అప్పటి జిల్లా అధ్యక్షులు మృత్యుంజయం ద్వారా నియమింపబడి ఇప్పటివరకు పట్టణ అధ్యక్షుడిగా దాదాపు 8 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా అధికార పార్టీ టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు సమస్యలపై కాంగ్రెస్ కార్యకర్తలు అందరితో కలుపుకొని ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకోలు పార్టీ కార్యక్రమాలు చేస్తూ 2017 పార్టీ ఇన్చార్జిగా వచ్చిన డాక్టర్ మేడిపల్లి సత్యం గెలుపు కోసం మద్దతు ఇస్తూ తను ఏ కార్యక్రమాలు చేపట్టిన ముందుండి 2023 ఎమ్మెల్యేగా సత్యం గెలిచేవరకు నిజాయితీగా పనిచేసిన నాయకుడుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగా సక్సెస్ అయిన వ్యక్తి ముద్దం తిరుపతి. మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అనుచరుడిగా ఉంటూ జిల్లా వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. తిరుపతి గౌడ్ పార్టీకి చేసిన కృషికి తగిన గుర్తింపుగా పదవులు వస్తాయని ఆయన ఆశిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ 10సంవత్సరాల కష్టాకాలంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం పనిచేసిన నాయకులకు మాత్రమే నామినేటెడ్ ఇతర పదవులు ఇచ్చి న్యాయం చేస్తాం అన్నారు... ఈ నామినేటెడ్ పదవులు దక్కేలా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని న్యాయం చేస్తారా..?? నచ్చిన వారికి కొత్త వారికి పదవులు దక్కేనా...? ముందు ముందు చూస్తే తెలుస్తుంది.

# ఓల్డ్ నేరేడ్మెట్లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14: ప్రతినిధి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జన్మదిన పురస్కరించుకొని ఈరోజు ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసినటువంటి సేవల్ని ఆయన ఆలంబించినటువంటి మార్గాలని విడమర్చి వివరించారు, ఆయన సేవల్ని ఆయన మార్గాలని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగాకొంతమంది నేరేడ్మెట్ మాల మాదిగ బస్తి నుండికొంతమంది పెద్దమనుషులను శాలువాలతో మల్కాజ్గిరి ఎమ్మెల్యేసత్కరించారు. ఈ కార్యక్రమంలోలక్ష్మణరావు,యాదగిరి రావు,ఎం ఎం కృష్ణారావు, శ్యామల, సత్యనారాయణ, బడే.రాజారాం, శ్రీరాములు,కొత్తింటి దశరథ, జిఎం రమేష్ బాబు,దేవేందర్, సత్యనారాయణ, తదితరులను ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి సన్మానించారు.అనంతరం అంబేద్కర్ భవనం కార్యనిర్వాహన సభ్యులుబస్తి పెద్దలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలోసీఎం యాదయ్య, ఎంపీ కృష్ణ, డిపి బారేష్, జి సాయిరాజ్, జిఎస్ యాదయ్య, ఎంజి దేవేందర్, కే ఎన్ సత్యనారాయణ, పిఎస్ నరహరి, %ఎఎ% వెంకట్రావు, రాజారావు, విఎం రాజారాం,



లక్ష్మణరావు, డాక్టర్ రమేష్, %% అంజిబాబు, ఎం ఎం కృష్ణ, జిఎం రమేష్, ఈ దశరథ్, జి రాజు, కె విజయకుమార్, నరసింహ ఏపీ శ్రీరాములు, సత్యమ్మ, శ్యామల, సత్యనారాయణ, హరిచరణ్, జిబి శివకుమార్, ఈశ్వర్, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి పట్టణ "సాయిబాబా" ఆలయ వార్షిక సమావేశం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మాణం చేసిన సాయిబాబా ప్రధాన ఆలయ ఆదాయ వ్యయాల వార్షిక నివేదిక సమావేశం ఆదివారం రోజున ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అద్యక్షతన సాయిబాబా ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కోశాధికారి దండె లింగయ్య టెంపుల్ ఆదాయ వ్యాయాలపై ట్రస్ట్ సభ్యులకు చదివి వినిపించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులందరూ ఆమోదం తెలిపి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి మాట్లాడుతూ సాయిబాబా ప్రధాన ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి సహకరించిన ట్రస్టు సభ్యులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారంతోనే గుడి అభివృద్ధి జరిగిందని ఆలయం మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సహకరించిన దాతలకు ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం హనుమంత రెడ్డి చైర్మన్ ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య కోశాధికారి దండె లింగయ్య కమిటీ సభ్యులు కటకం మహేష్ కొల్లూ ఆనందం తాటి పెల్లి అంజన్న సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి గుర్రం చంద్రారెడ్డి దూసలక్ష్మి నరసయ్య మామిడాల ఆలయ ట్రస్టు సభ్యులు గుర్రం ఇంద్రసేనారెడ్డి తిక్క శివ శంకర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు



# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13: ప్రతినిధి ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని మౌలాలి లో మరియు ఆనంద్ భాగ్ చౌరస్తాలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లుఅర్పించారు ఈ కార్యక్రమం లో సత్యమూర్తి, బాబు,సత్యనారాయణ,సంపత్ రావు,బ్రమ్మయ్య,కిషోర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనంద్ భాగ్ చౌరస్థలో మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లుఅర్పించారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతిష్ కుమార్, పిట్ల శ్రీనివాస్,ఎస్ ఆర్ ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్,వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్,సంతోష్ రాందాస్,ఫరీద్,ఫారూక్, వెంకు,సత్యమూర్తి, బాబు,సత్యనారాయణ, కొండ గౌడ్,నరేందర్ గౌడ్,నాగేష్ గౌడ్,కొలుముల లక్ష్మణ్ రావు,సనాది శంకర్,కన్నే మల్ల నాగరాజు, సుమలత యాదవ్,పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన ఏడుపాయల దేవస్థానం

**శివసత్తుల పూనకాలతో దద్దరిల్లిన ఏడుపాయల ప్రాంగణం**

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 14, (పాపన్నపేట) మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం ఆదివారంనాడు భక్తులతో కిక్కిరిసిపోయింది అమ్మవారిని దర్శించుకునేందుకు పొరుగు రాష్ట్రాలైనటువంటి మహారాష్ట్ర, కర్ణాటక, సోలాపూర్, హైదరాబాద్, నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో రావడం జరిగింది అనంతరం భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఏడుపాయల వన దుర్గమ్మకు ఓడి బియ్యం, బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవారి దర్శనానికి సుమారు చాలా సమయం పట్టిందని భక్తులు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏడుపాయల పాలక మండలి జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు నిర్వహించారు ఏడుపాయల ఈవో మోహన్ రెడ్డి, ఏడుపాయల పాలక మండలి, ఆలయ అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన గొప్ప నేత , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

## అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా కేంద్రంలోని బిజెపి



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ హుజూరాబాద్ ఏప్రిల్ 14:జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.భారతదేశ చరిత్రలో సురేష్మరణీయంగా నిలిచిపోయిన గొప్ప రాజకీయ నేత , ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి హాజరయ్యారు. స్థానిక బిజెపి శ్రేణుల తో కలిసి హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలోని దళితుల ఆర్థిక , సామాజిక సాధికారత కోసం, కుల వివక్ష , అంటరానితనం నిర్మూలన కోసం , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను , ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. అంబేద్కర్ ఆకాంక్షలు,ఆశయాలనుగుణంగా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, ఎస్సీ మోర్చ అద్యక్షులు బోరగాల సారయ్య, ,జిల్ల కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్,ఉపాధ్యక్షులు యళ్ల సంజీవ రెడ్డి,బూత్ అద్యక్షులు మునిగంటి నాగరాజు,ఆవుల సదయ్య,కుసుమ సమ్మయ్య, రాపాక రాజు, నగేష్,నాగరాజు తుర్పాటి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేకుండా అక్రమ చెరువు మట్టి తవ్వకాలు

## ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 14 :- ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. బొనకల్ మండల పరిధిలోని పెద్ద బీరువల్లి గ్రామ చెరువు నుండి గత వారం రోజుల నుండి చెరువు మట్టి తరలింపుకు అనుమతి తీసుకోకుండా మట్టి తరలిస్తున్నారు. ఇదే అదునుగా భావించి చెరువు సమీపంలోని వ్యవసాయ పొలంలో చెరువు మట్టిని అదే గ్రామానికి చెందిన ఓ రైతు ఎలాంటి అనుమతి లేకుండా వేలాది ట్రాక్టర్ల ట్రిప్పులు గుట్టలుగా నింపిన అధికారుల కండ్లకు మాత్రం కానరావడం లేదు.వ్యవసాయ పొలంలో చెరువు మట్టి పోసుకోవడం ఇంత పెద్ద మొత్తంలో మట్టిని డంపింగ్ చేసుకోవడం ఇన్నేళ్లుగా ఎన్నడూ చూడలేదని చుట్టుపక్కల రైతులు చెప్పడం విశ్లేషం. ప్రతిరోజు పగలు, చెరువు మట్టిని వేలాది నిప్పుల ట్రిప్పుల ట్రాక్టర్లు తరలించినట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు. అసలు రైతు కు ఎన్ని వేల ట్రాక్టర్ల ట్రిప్లమట్టి అవసరం ఎందుకు ఈ మట్టి పంట పొలాల్లో వేసుకునేందుకు లేక వ్యాపారం చేసేందుకు డంపింగ్ చేసుకున్నాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి గత నెల రోజులుగా మట్టి కుప్పలు డంపింగ్ చేసుకున్నాడని అధికారుల దృష్టికి పోయిన అట్టి మట్టిని సీట్ చేయకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం అర్థమవుతుంది.ఇరిగేషన్ అధికారుల తీరు ఎలా ఉంది అంటే మాకు మామూలు ముడితే చాలు ఎన్ని ట్రిప్పులైనా ఎంతైనా ఎప్పుడైనా తరలించుకోవచ్చు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు చెరువుల వైపు కన్నెత్తి చూడడం లేదు మట్టి మాఫియా ఏది చెపితే వాటికే అధికారులు తలాడిస్తున్నట్టు తెలుస్తుంది. మట్టి మాఫియా కనుసైగల్లో ఇరిగేషన్ అధికారులు నడుచుకుంటుంటే ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. చెరువులో మట్టి తరలింపు పారదర్శకంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించిన మార్గదర్శకాలను తుంగలోతుకి మట్టి మాఫియా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారికి ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం అంటున్నారు. పెద్ద బీరువల్లి చెరువు సమీపంలో పంట చేనులో గుట్టలు గుట్టలుగా మట్టి నిలువ ఉంచిన చర్యలు తీసుకోవడంలో అధికారులు మాత్రం పూర్తిగా విఫలమయ్యారు. మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. ఇలాగే చెరువు నుంచి మట్టి తరలిస్తే చెరువులో నీళ్లు నిలువ ఉండకుండా రైతులు బోర్లు ఎండిపోయి పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా డంపింగ్ చేసిన చెరువు మట్టిని సీజ్ చేసి అక్రమ తరలింపుకు అరికట్ట వేయాలని రైతులు కోరుతున్నారు.

# సఖి సెంటర్ అవగాహన కార్యక్రమం



ఎల్కతుర్తి ఏప్రిల్ 14 జన సముద్రం న్యూస్సఖి అవగాహన కార్యక్రమం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నిర్వహింపబడుతుంది కేజీబీవీ విద్యాలయం నందు ఎల్కతుర్తి, ఎల్కతుర్తి మండలం హనుమకొండ నందు సఖివన్ స్టాప్ సెంటర్ యొక్క అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ అవగాహనా కార్యక్రమము నందు సఖి సెంటర్ సోషల్ వర్కర్ అయినటువంటి హరిత, వెన్నెల పాల్గొని యొక్క ముఖ్య ఉద్దేశాలు ను అందించిన సేవలను గురించి వివరిస్తూ చెప్పడం జరిగింది సఖి సెంటర్ సోషల్ వర్కర్ హరిత మాట్లాడుతూ ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం న్యాయ సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి ఈ విధంగా ఐదు రకాల సేవలను సఖి సెంటర్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలపడం జరిగింది అదేవిధంగా గృహహింస చట్టం గురించి వివరిస్తూ కుటుంబంలోని వ్యక్తుల అయితే దానిని గృహ గృహ హింస చట్టం అవుతుందని చట్టాలను ప్రతి ఒక్క మహిళా వినియోగించుకోవాల్సిన దిగా బాధిత మహిళలు ఎవరైనా కూడా సఖి సెంటర్ వద్దకు వచ్చి తమ యొక్క సమస్యలను పరిష్కరించుకో వలసిందిగా చెప్పడం జరిగింది అత్యవసర పరిస్థితులలో 181 నెంబర్ కాల్ చేయడం ద్వారా యు ఎన్ తక్షణ సహాయం రక్షణ కల్పిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం నందు సోషల్ అధికారులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



ఏప్రిల్ 14 జన సముద్రం న్యూస్ చింతపల్లి చింతపల్లి మండలో చింతపల్లి మరియు పలు గ్రామాలలో కుర్మేడు పీకే మల్లేపల్లి తక్కలపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాట్లాడుతూ సమానత్వం,న్యాయం కోసం పోరాటానికి తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన దార్శనిక మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్కరేనని వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ మహనీయుడు కల్పించిన రాజ్యాంగ హక్కుల తోనే నేటి సమాజంలో మన హక్కులను మనం కాపాడుకుంటున్నామని వారు పేర్కొన్నారు. నేటి చట్టసభల్లో వారు పెట్టిన బిక్షతోనే ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ,వర్గాలకు సంబంధించిన వ్యక్తులు రాజకీయరంగంలో తమ హక్కులను సద్వినియోగం పరుచుకుంటున్నారన్నారు.నేటి యువత మహోన్నత వ్యక్తుల ఆశయాలను ఎప్పుడు విస్మరించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న కుందూరు రఘువీర్ రెడ్డి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ విఖ్యాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.వారి వెంట దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పగిడి జిడయ్య యాదవ్,మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్ పొదిల వెంకన్న మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
## హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ మాందాటి శ్రీనివాస్



జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ హెచ్ఆర్ సి సి ఐ జాతీయ అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దబ్బేటి శ్రీనివాస్ సూచన మేరకు ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా హెచ్ ఆర్ సి సి ఐ జిల్లా జిల్లా చైర్మన్ మాందాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్ర మానికి రాష్ట్ర చైర్మన్ దబ్బేటి శ్రీనివాస్ హాజరై పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి బెస్త సంజీవరావు అలాగే అలాగే మహబూబాబాద్ జిల్లా చైర్ పర్సన్ నాగలక్ష్మి జిల్లా సెక్రెటరీ వేషమల్ల రాజశేఖర్ మరియు మహబూబాబాద్ టౌన్ చైర్మన్ ధారావత్ సుమన్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు,

## డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి
## సందర్బంగా పండ్ల పంపిణి.... చేసిన మర్రి రవీందర్



ఎల్కతుర్తి ఏప్రిల్ 14 జన సముద్రం న్యూస్ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారత రాజ్యాంగం నిర్మాత, భారత రత్నా,డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు సామాజిక కార్యకర్త, అంబేద్కరిస్ట్ మర్రి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ జన్మదిననాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 ను జ్ఞాన దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. అంబేద్కర్ ఎస్సి, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా, ప్రపంచం లోని ప్రతి ఒక్కరికి దేవుడని,అంబేద్కర్ రాసిన రాజ్యాంగలోని ఆర్టికల్ 326 ప్రకారం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించటం జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. అనంతరం రవికుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు,ప్రయాణికులు150 మందికి పండ్లు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో జె. రాజు, ఎ. నర్సింగం, సురేష్, సంపత్ పాల్గొన్నారు.



## ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు? రైతుల ఆందోళన

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 14, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వారి ధాన్యం కోతలు ప్రారంభం కాగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించారు గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 14, (పాపన్నపేట ) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పాపన్నపేట మండలో నీ పలు గ్రామాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాపన్నపేట మండల అధ్యక్షుడు దావీద్ మాట్లాడుతూ భారతదేశ నిర్మాత భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామిక ఏకైక గొప్ప సాంఘిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు, దావీద్, ఉపాధ్యక్షుడు కంది అనిల్ రత్నయ్య, బాబు, పలు ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# ఆర్.ఎం.పి మిత్రునికి భరోసా

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ ఏప్రిల్ 14:శ్రీ విఘ్నేశ్వర ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ సభ్యుడైనటువంటి ఇప్పలపల్లి రవీందర్ గారు అకాల మరణం చెందడం జరిగిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని తోటి మిత్రులు వారి కుటుంబానికి రెండు క్వింటాల బియ్యం శ్రీ విఘ్నేశ్వర సంఘం తరఫున ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కందగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సదానందం, కన్నబోయిన తిరుపతి హుజురాబాద్ డివిజనల్ సెక్రెటరీ కొక్కుల రవీందర్ మరియు సంఘం సభ్యులు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, రమణ చారి, గని, రాజు కార్తీక్, కిషోర్ తదితరులు పాల్గొని వారికి ఆర్థికపరంగా మేము మీకు తోడు ఉంటామని తెలపడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.. రాజేందర్ గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14 ఆర్థిక శాస్త్రవేత్త, న్యాయ వాది, రాజ్యాంగరూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొన సాగిద్దామని గౌడజనహక్కుల పోరాటసమితి (మోకుదెబ్బ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలోగల అంబేద్కర్ విగ్రహానికి మోకుదెబ్బ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లానాయకులు లింగాల వీరభద్రం గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడసంఘము జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న గౌడ్, భద్రసేన గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో
## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు,పార్టీ మండల కార్యదర్శి వినోద్ నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప నాయకుడని విద్యార్థులు యువత అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,భైరం దయానంద్, ఎర్ర నాయక్, మండ కమిటీ సభ్యులు సుభాని ,విజయ్, రవి ,గురవయ్య,హ నుమంతు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 14.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ని ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డైనమిక్ ఆఫీసర్ వాడపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇరుగు రవి పాల్గొన్నారు,వారు మాట్లాడుతూ యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొనివారి అడుగుజాడలో నడుస్తూ జీవిత లక్ష్యాలను సాధించాలని అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జెడ్పిటిసి లలిత హాథిరాం నాయక్,మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి,ఎంపీటీసీ 1 బాలలక్ష్మీ సత్యనారాయణ,ఎంపిటిసి 2 సోము సైదిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,దామరచర్ల మాజీ సర్పంచ్ బంటు కిరణ్,మాజీ ఎంపీటీసీ డి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ గూగులోతు వీరబాబు,ఘని షహీద్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,సిపిఎం మండల కార్యదర్శి మాలో వినోద్,సిపిఎం పార్టీ నాయకులు బైరం దయానందం,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పాపా నాయక్,ఆర్ఎస్ నాగిరెడ్డి,మాజీ ఉపసర్పంచి కొండారపు వీర సైదులు,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహారెడ్డి,పాక గోపి, భైరం శేఖర్,బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు బైరం సైదులు,టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, గద్దల సత్యం,పాక ప్రసాద్,కొండారపు నాగేశ్వరావు,భైరం శ్యామ్,సుదర్శన్,అజ్మీర్ మాల్,కమిటీ సభ్యులు బైరం నర్సయ్య,కొమ్ము దాసు,ఆకారపు గోపాల్,తాళ్లపల్లి విజయ్, సందాల శంభయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో బోనకల్ ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 14:- భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి, అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాలను బోనకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కమిటీ ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, బోనకల్ మండలం వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భూక్య జాలు, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పోటు వెంకటేశ్వర్లు, గోంగూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 14 :- మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బోనకల్ తహశీల్దార్ చందర్రావు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు, ఓటు నమోదు చివరి తేదీ ఏప్రిల్ 15 కనుక, ఓటు నమోదు చేయాలని, వచ్చిన ఓటు మే 13న నిర్నియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లక్ష్మణ్, భాను కొండ, మోదుగు మహేశ్, బీపీ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పట్లవీడు లో జరిగిన "ఇంటింటికి జూలకంటి" ప్రచార కార్యక్రమం

### సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, కరపత్రాలను అందించిన టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని పట్లవీడు గ్రామంలో శనివారం ఇంటింటికి జూలకంటి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గెలిచి అధికారంలోకి రాగానే అమలు చేయబోయే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీసి.కొండలు, బి.చిన్న లింగయ్య, బి.అక్కిరెడ్డి ,టి.పకీరారెడ్డి, కె..ముసలయ్య సిహెచ్. వెంకట్రావు (జనసేన లీడర్ ),ఉప్పుతోళ్ళ నాగులు (మాజీ సర్పంచ్ )బి.పెద్ద లింగయ్య (మాజీ ఎంపీటీసీ నెంబర్),బి.రామిరెడ్డి (మాజీ డీలర్ )యు.బ్రహ్మయ్య (మాజీ విద్యా కమిటీ చైర్మన్ )జి. లింగారావు (మాజీ ఫీల్డ్ అసిస్టెంట్) , ఎస్కే.గఫూర్ (ఆర్ ఎంపీ), పి.వెంకటేశ్వర్లు ( ప్రిన్సిపాల్).ఎస్కే రఫీ , బి.అంజిరెడ్డి, యన్.ఆంజినేయులు,పార్టీ కార్యకర్తలు వి.అబ్రహం భాగ్యరాజ్. ఎస్కే.ఖాజా , జి.అశోక్ , సిహెచ్.రామాంజి మరియు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# నందివాడ మండలంలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము పర్యటన

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.14.తుమ్మలపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించిన రాముమాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి,మండల టిడిపి అధ్యక్షుడు దామినేటి సన్యాసిరావులతో కలిసి ఇంటింటికి టిడిపి కార్యక్రమం చేపట్టిన రాము.ముందుగా గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాముకు గజమాలలతో ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు,ప్రజానీకం.ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగితెలుసుకుంటూ, ప్రజా మేనిఫెస్టోలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలంటూ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్న రాము. మహిళా సోదరీమణుల హారతులు, అవ్వ తాతలు ఆప్యాయతలు, అన్నదమ్ముల జేజేల నడుమ, కోలాహలంగా సాగిన రాము ప్రచారం గ్రామంలోని వీధివీధినా బ్రహ్మరథం, అడుగడుగునా నీరాజనాలు, పూల వర్షంతో వేనిగండ్ల రాముకు పల్లె ప్రజల నీరాజనాలు.రాము – కూటమి పార్టీల నేతలను తమ ఇళ్ళలోకి ఆహ్వానిస్తూ వివిధ రూపాల్లో సత్కరిస్తూ, ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న గ్రామ పెద్దలు, అభిమానులు.వెనిగండ్ల రాము పాయింట్స్రాష్ట్రం బాగుపడాలంటే తిరిగి టీడీపీ రావాలి గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కు, ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతు తెలపాలి. నందివాడ మండల సమగ్ర అభివృద్ధికి ఆక్వా హబ్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. కాళ్లకు చక్రాలు కట్టుకొని అయినా సరే , కూటమి ప్రభుత్వంలో గుడివాడకు రావాల్సినవన్నీ సాధించుకు వస్తా. అసమర్థుడినీ అందలం ఎక్కిస్తే గుడివాడను సర్వనాశనం చేశాడు. రాబోవు ఐదేళ్లలో 20 ఏళ్ల ప్రగతి సాధిస్తాను.గత ఐదేళ్ల కాలంలో అన్నివర్గాల ప్రజలను గుట్కా నాని దారుణంగా మోసం చేశాడు. కొత్తపరిశ్రమలు రావాలన్నా, రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా తిరిగి టీడీపీ, జన సేన, బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలి.అబద్ధపు మాటలతో ప్రజలను మోసంచేసిన జగన్ కొత్త అబద్ధాలను మరలా చెప్పేందుకు బస్సు యాత్ర ద్వారా గుడివాడ వస్తున్నాడు.రాము పర్యటనలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,తుమ్మలపల్లి గ్రామ టిడిపి నాయకులు సింగాల రాధాకృష్ణ,రత్న ప్రసాదు,ఓరిగంజి స్వామియేలు,యలమంచిలి సతీష్,మద్దా సత్యానందం,దోనే ప్రభాకర్ రావు,సాదం సాంబశివ నాగేశ్వరరావు, గూడపాటి పొన్నకేశ్వరావు,గద్దె సురేష్,నున్న బాలాజీ,తోట చిన్న రాజా,రంగారావు,నున్న చిన్న,మద్ద సుజాత,మద్దా సునీత,గంగుల శేషరత్నం,మరదలా నాంచారమ్మ, నున్న గంగమ్మతట్టిపొల్ల



రామారావు.నియోజకవర్గ టిడిపి నాయకులు కొడాలి రామరాజు, ఉప్పల వెంకటేశ్వరరావు, అరికెపూడి రామ శాస్త్రి,చాత్ర గద్ద రవి,కలపాల భద్రం,శ్రీనివాసరెడ్డి,కృష్ణయ్య,తమ్మారెడ్డి శ్రీనివాసరావు,ఆర్కేపూడి రామశాస్త్రి,ఉప్పల వెంకటేశ్వరరావు,తిరుమలరెడ్డి, అందుగుల్ల యేసువాదం,ప్రభాకర్ రెడ్డి,యార్లగడ్డ రావి, మెరుగుమల లక్ష్మణరావు, కొండపల్లి సుబ్బారెడ్డి,రాఘవరెడ్డి,సూరపనేని సురేష్,రామకూరి సాల్మన్,తాతినేని మురళీ కృష్ణ,కుర్మా శ్రీను,నాగరాజు,గండేపూడి ప్రసాద్ ,లక్ష్మణరావు,ఖడ్గ రామారావు ,ఎరికిపాటి రత్న ప్రసాద్, అడుసుమిల్లి వెంకట రత్నం (బాబాయ్),గుడివాడ జోన్స్,వంశీకృష్ణ,రజనీకాంత్,మద్దాల కరుణాకర్,బోనం శ్రీను,రావూరి ఏడుకొండలు, గంటి సత్యనారాయణ,సింగవరపు ప్రభాకర్,గూడపాటి వెంకటేశ్వరరావు,బోనం శ్రీనివాసరావు, కొల్లు రమ్య,బోర్ర శాంతి ,ఎలమంచిలి సుష్మ ,పెద్దిరెడ్డి రాజ్యలక్ష్మి,మజ్జాడ నాగరాజు, దారం శ్రీను, నిమ్మకూరు జమలయ్య,తాడికొండ శ్రీనివాసరావు, నేరుసు నాగరాజు,వీర్ల లోకేష్. జనసేన నాయకులు తాతారావు.గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము - అంబేద్కర్ చూపిన మార్గాలే నాకు ఆదర్శం





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.14.గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) – పట్టణవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన రాము.దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న రాము.మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంఛార్జ్ శ్రీకాంత్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జి పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించి పెద్ద పెట్టున జై భీమ్...నినాదాలు చేసిన రాముపార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ జయంతి కేక్ కట్ చేసిన రాము. బొమ్ములూరులోని అంబేద్కర్ విగ్రహానికి అభిమానులతో కలిసి నివాళులర్పించిన రాము.అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించుకోవడం తన పూర్వజన్మ సుకృతంవెనిగండ్ల రాము పాయింట్స్భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడు.అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్.అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తున్నాం.దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో పాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమ న్యాయం చేకూర్చేందుకు కృషిచేసిన రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ మహాశయుడు.ఆయన ఆదర్శాలను, ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడమే ఆ మహనీయునికి మనం అందించే అసలైన నివాళి.అంబేద్కర్ చూపిన మార్గంలోనే మేమంతా పయనిస్తున్నాం.సమాజంలో అసమానతలు రూపుమాపి సమ సమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్ ను స్ఫూర్తితో పయనిస్తాం.ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడుదింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడువాసే మురళి, నందివాడ మండలం అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు గోరుముచ్చు నరసింహారావు,చాటర్ గద్ద రవి,గడ్డం ప్రకాష్ దాస్, కంచర్ల సుధాకర్, పిల్ల సాల్మన్మెరుగు మోజేష్,కనకాంబరం,వర్రె నాగరాజు,రామకూరి సాల్మన్ రాజు,ఉప్పల వెంకటేశ్వరరావు, బుంగ జాను,కొంటెం రాజు,కుర్మా శ్రీనివాసు, ఏసుపాదం ,రేమల్లి రజినీకాంత్, డొక్కుమాల శ్రీకాంత్,డొక్కుమాల అనంత్,కుమార్ రాజా,ప్రదీప్,నత్తా కుమార్ రాజా, శాలి నవీన్,గుడివాడ జోన్స్ దయానంద్, వేసిపోగు ఇమ్మానియేల్, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, వేమూరి సుజాత,వసంతవాడ దుర్గారావు,సొంటి రామకృష్ణ,వడ్డాది నాగరాజు, మరిదు రోహిన్ కుమార్, శొంఠి అయ్యప్ప,రెడ్డి షణ్ముఖ, సత్య సాయి,జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు,%% శ్రీనివాసరావు, సాయం రాజేష్ గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

### భావితరాలకు స్ఫూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : బొగ్గుల తిక్కన్న, బి. ఆనంద్ రాజులు



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు : ప్రపంచ మేధావి, ఆలోచనాపరుడు, తత్వవేత్త, భారత రాజ్యాంగ నిర్మాణ కర్త,అణగారిన వర్గాల్లో పుట్టి దేశం మొత్తం ఆరాధించే స్థాయికి ఎదిగిన మహనీయుడు, విశ్వ వైతాళికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి ఆనంద్ రాజులు పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రం పెద్దకడబూరు ఎస్సీ కాలనీ నుండి ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమానాలు వేసి నమస్సుమాంజలి తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని కులంలో పుట్టి ఎన్నో అవమానాలకు , ఈసడింపులకు లోనై గుడికి బడికి వెళ్లకుండా అడ్డుకునే రోజుల్లో భారత దేశంలో మహారాష్ట్ర లో రద్దగిరి జిల్లా గ్రామంలో 1891 ఏప్రిల్ 14న బీమాబాయి రామజీ మాలోజీ సక్పాల్ అనే పుణ్య దంపతులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆఖరి సంతానంగా జన్మించాడని వారు తెలిపారు. చిన్నతనంలోనే అంటరానిని కులంలో పుట్టినందున అప్పటికి అప్పటికి అమలులో ఉన్న మనువాదం కట్టుబాట్ల వలన గుడికి బడికి అంబేద్కర్ దూరంగా గడపాల్సి వచ్చిందని ఈ సందర్భంగా ఆయన ఎన్నో అవమానాలకు ఈసరింపులకు లోనయ్యాడని వాళ్ళు తెలిపారు. తను పడిన అవమానాలు తన జాతి పడకూడదని తన జీవితానే ఫణంగా పెట్టి అంటరాని కులంలో పుట్టి దేశ అత్యున్నత చట్టమైన భారత రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన గొప్ప తాత్వవేత్త బాబా అంబేద్కర్ అని వారి సందర్భంగా గుర్తు చేశారు.భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన గొప్ప నేతని ఆయన ఆలోచన తోటి ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ, పరిపాలన వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, మానవ హక్కులు, న్యాయవ్యవస్థను ఇవన్నీ నిలబడటానికి ఆ భారత భాగ్య విధాత ఎవరంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమే అని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జయ లక్ష్మణ, మండల కార్యదర్శి ఆంజనేయులు,బాబు, ఇమ్మానుయేల్, ఫారం ఫర్ ఆర్.టి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ జంపన్న, డివిజన్ కమిటీ మెంబర్స్ బియ్యం రాజు,సపోవు రాజు, చార్లెస్ రామన్న, అయ్యప్ప ,కర్రెన్న దళిత సోదరులు పాల్గొన్నారు.

# దుర్గిలో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,దుర్గి. మండల కేంద్రమైన దుర్గి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుర్గి తాహశీల్దార్ రజనీ కుమారి హాజరయ్యారు. ఆమె భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేశారు. తదనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆర్థిక నిపుణులు దళితొద్ధారకుడని మహా మేధావి అని, బహుముఖ ప్రగ్నాస్యాలని తెలిపారు. అలాగే భీమ్ రావ్ చిన్న వయసులో ఉన్నప్పుడు తాను చదివే స్కూల్లో మంచినీరు కూడా త్రాగనివ్వలేదు . అలా బాల్యమంతా ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని, రానున్న రోజుల్లో ఎవరు ఇలాంటి అవమానాలను ఎదుర్కోకూడదని తన జీవితాన్నే పణంగా పెట్టి ఎంతో కృషించి సమాజంలో వర్ణ , వర్గ భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కును కల్పించేలా మన దేశ రాజ్యాంగాన్ని రచించి మన అందరి ఆదరణ పొందుతున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. అలాగే దుర్గి వైసీపీ సర్పంచ్ రాయపాటి మాణిక్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ శిల్పిగా పనిచేశారని, అలాగే ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్ర వేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా, స్వతంత్ర సమరంలో దళితుల నాయకుడిగా, ఒక రచయితగా, మానవ శాస్త్ర అధ్యయనకర్తగా, చరిత్రకారుడిగా,



పండితుడిగా, విప్లవకారుడిగా, బౌద్ధ ధర్మ పునరుద్దదనుడిగా, కుల నిర్మూలనకు ఎంతగానో కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఇలాగే మాట్లాడుకుంటూ పోతే ఆయన గురించి చెప్పటానికి నా వయసు నా అనుభవం సరిపోదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీ కుమారి , దుర్గి సర్పంచ్ రాయపాటి మాణిక్యం, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, దుర్గి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనసముద్రం





## బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళి

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఏప్రియల్ 14,భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీమ్ రావు అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్బంగా పోలవరం నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ స్ట్రీట్ వద్ద మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అంబేద్కర్ గారి వల్లే మనదేశంలో పేదలు, బడుగు వర్గాలకు హక్కులు దక్కాయని బాలరాజు కొనియాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పసుపులేటి రాము , ఏలూరు జిల్లా జనసేన నాయకులు గడ్డమణుగు రవి , స్థానిక అంబేద్కర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## జై మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.14.అంబేద్కర్ జయంతి సందర్బంగా జై మాల మహానాడు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ,నిడమానూరు, సింగినగర్, ముస్తాబాద్, కేసరపల్లి, గన్నవరం, ఉంగుటూరు, గుడివాడ, పామర్రు, ఉయ్యూరు, పెనమలూరుజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అనంతరం అధ్యక్షుడు రాము మాట్లాడుతూ..అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు మనం ఎంతకాలం బ్రతికేమన్నది ముఖ్యం కాదు ఎంత గొప్పగా బ్రతికేమన్నది ముఖ్యం" అని చెప్పిన బాబాసాహెబ్ స్ఫూర్తిని సమాజ హితవుకోసం, హక్కుల సాదన కోసం, భారత రాజ్యాంగా పరిరక్షణ కోసం, సామరస్య దివాస్ కోసం నిరంతరం డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాదనకోసం జై మాల మహానాడు పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపట్ల సుధీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల కిరణ్ కుమార్, అధికార ప్రతినిధి మద్దూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తుల జాషువా, పల్లం మురళీకృష్ణ, బొల్లెద్దు శ్రీనాథ్, పరిమి ప్రదీప్, ఆకుల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



## వడ్డి సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం

కాశీనగరం/పుల్లంపేట జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 14ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ తిరుమలయ్య గారి పల్లె వాస్తవ్యులు వడ్డీ నరసింహారెడ్డి వడ్డీ సరస్వతి దంపతుల ముద్దుల కుమారుడు మరియు ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట ఆడపడుచు శ్రీమతి స్వాతి రెడ్డి శ్రీవారు వడ్డి సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు మరియు బాటసారిలకు గొప్ప అన్నదానం 14/ 0 4 /2024 ఆదివారం ప్రత్యేకంగా ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలను ఏర్పాటు చేశారు పుల్లంపేట మండలం వత్తలూరు పంచాయతీ తిరుమలయ్య గారి పల్లె యువకులు వడ్డీ సుదర్శన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వడ్డీ సుదర్శన్ రెడ్డి గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు జీవిత కాలమంతయు ముకోటి దేవతల ఆశీస్సులు ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకమైన కృతజ్ఞతలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారుఇలాగే ఎవరైనా దాతలు పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నదానం జరిపించాలన్న వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు9703105755,9440883354



## దుర్గి లో జరిగిన శంఖారావం-
## బాబు సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం

జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి .నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మ రెడ్డి ఆదేశాల మేరకు దుర్గి గ్రామంలో గల వడియరాజుల బజారు లో శంఖారావం-బాబు సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా మేకల రామారావు మరియు మల్లె శ్రీను అధ్వర్యంలో బాబు సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ 133.జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ "ఎమ్మెల్యే అభ్యర్థి గోశాల దేవి"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 14 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ల శాంతయ్య చిట్వేల్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా రైల్వే కోడూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ 18 సంవత్సరములు వయసు కలిగిన ప్రతి సామాన్యునికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడు ఈ దేశంలో జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో నియోజకవర్గాలుగా రిజర్వేషన్ కల్పించిన దేవుడు భీమ్ రామ్ అంబేద్కర్1891 ఏప్రిల్14 సెంట్రల్ ప్రామిస్ లోని( ప్రస్తుత మధ్యప్రదేశ్) మోమ్ ఆర్మీ కంటోన్మెంట్ లో దళిత కుటుంబంలో జన్మించారు అంబేద్కర్ విద్యా జీవితం ప లవంతమైనది ఎల్ పి స్టోన్ కాలేజ్ నుండి ఎకనామిక్స్ మరియు పొలిటికల్ సైన్స్ లో బ్యాచిలర్ డిగ్రీ ఆర్థిక శాస్త్రంలో కొలంబియా విశ్వవిద్యాలయం నుండి మాస్టర్ డిగ్రీ1923 లో లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరల్ డిగ్రీ ని మరియు1972 కొలంబియా విశ్వవిద్యాలయం నుండి మరియొక డాక్టర్ డిగ్రీ ని పొందాడు దళితుల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమాల్లోనూ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు1924 లో అతను అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నత కోసం బహిష్కరత హిత కరణి సబాని స్థాపించాడు



విద్య ఆందోళన సంఘటితన0 అనే నినాదంతో వెళ్ళాడు కాంగ్రెస్ పార్టీ లో కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు తరువాత1936 లో ఇండిపెండెంట్ పేపర్ పార్టీ అఫ్ ఇండియా స్థాపించాడు తెలిపారు

# బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి 133వ జయంతి వేడుకల్లో యువనేత బొండాడ వెంకన్న బాబు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) సత్తెన గూడెం, ఏప్రిల్ 14 :ద్వారకాతిరుమల మండలం పావులూరిగూడెం గ్రామంలో సత్తని గూడెం గ్రామాలలో మండలంలోని వివిధ గ్రామాల్లో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి 133వ జయంతి సందర్భంగా మండలంలోని అనేక అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ద్వారకాతిరుమల మండలం వైసిపి యువనేత బొండాడ వెంకన్నబాబుమాట్లాడుతూదేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారితలో చారిత్రక అడుగులు ముందుకేశాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో. దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు మానుకొండ సుబ్బారావు,మండల గ్రామ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ ప్రెసిడెంట్లు, వార్డ్ మెంబర్స్,వెంకీ అన్న యువసేన సభ్యులు, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

జన సముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 14విశ్వజ్ఞాని భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా ఈరోజు ది 14-04-2024 ఆదివారం ఉదయం 11 గంటలకు ఏలూరు కొత్త బస్ స్టాండ్ సమీపంలోకర్ణా శ్రీనివాసరావు (కిల్లీ కొట్టు శ్రీను)ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వందలాది మంది కి మజ్జిగ పంపిణీ చేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ గారు కలలు కన్న రాజ్యాధికారం సాకారం చేయడానికి ప్రతీ ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు ఎలక్ట్రానిక్ మీడియా ఏలూరు జిల్లా అధ్యక్షులు శింగవరపు సంజయ్ కుమార్ సోషల్ వర్కర్ యారం విజయ సునీల్ లు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి కార్యక్రమాన్ని దళితేతరులైన మీరంతా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి శుభపరిణామం అని పేర్కొంటూ ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో తవేరా వాహన డ్రైవర్స్ సంక్షేమ సంఘం నాయకులు దల్లి దుర్గా రావు రొంగల జగదీష్ మరియు కర్రి వేణు గోపాల రావు మల్లిమొగ్గల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నేతల రమేష్ కు శింగవరపు సంజయ్ కుమార్ కు యారం విజయ సునీల్ కు చిరు సత్కారం చేసారు



## ఏలూరు జిల్లా ఎస్పీ ఆఫీసు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133. జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 14 14.04.2024 వ తేది నాడు భీంరావ్ రాంజీ అంబేద్కర్ వారి యొక్క జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో శ్రీ బి.అర్ అంబేద్కర్ గారి యొక్క చిత్రపటానికి ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లను అర్పించినారులి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని వారు అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని.వారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థిక వేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను వారి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. వారు చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపిక కాబడ్డారు అని నేటితరం యువతకు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో ఆదర్శప్రాయాలని జిల్లా ఎస్పీ గారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీమతి జి స్వరూపా రాణి, ఎస్సి ఎస్టి డిఎస్పీ ఏ అర్ డిఎస్పీ శ్రీ శ్రీహరి రావు డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బా రావు ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కాగితపు శ్రీనివాసరావు గ ఏ.ఆర్,అర్. ఐ శ్రీ పవన్ కుమార్ మరియు పోలీస్ పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత ప్రజా సమితి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 14 ప్రపంచ మేధావి ,భారత రాజ్యాంగ నిర్మాత,దళితుల ఆశాదీపం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన భారతరత్న డా.బీ.ఆర్.అంబేద్కర్ గారి 133 వ జయంతి వేడుకలో వివిధ గ్రామాలలో నిర్వహించారు.కార్యక్రమానికి దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా పలు కార్యక్రమాలలో పాల్గొన్ని అంబెద్కర్ విగ్రహానికి



పూలమాలలు సమర్పించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ,అంబేద్కర్ అంటే ఒక్క వ్యక్తి కాదు సమూహక శక్తి అని ఆయన మహిళల కోసం పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి అని,ఆయన త్యాగాల ఫలితమే ఈ రోజు రాజ్యాంగం అని అలాంటి మహనీయుడిని ఒక్క వర్గానికి కాకుండా అంబేద్కర్ అందరివాడు అనే నినాదంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామలలో యువత మేము సైతం మీ వెనుకే అని కాపుదాసి కి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో దళిత ప్రజా సమితి ట్రెజరర్ గుడిపూడి రమేష్,రాష్ట్ర యువజన అధ్యక్షులు ప్రత్తిపాటి వీనిత్,ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత డేవిడ్ రత్నం,ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షులు బత్తుల అశోక్,కాకర్ల రత్నం,వివేక్ తదితరులు పాల్గొన్నారు.